**కథ**

# సర్దుకుపో...

**-ఎన్. శ్రీలేఖ**

(ప్రపంచంలో కెల్లా అతి సంక్లిష్టమయినదీ...అతి లోతైనదీ...అతి తేలికైనదీ...అతి బరువైనదీ.. .అతి విశాలమైనదీ అతి ఇరుకైనదీ...ఇంకా బోల్డు బోల్డన్ని 'అతి'లు అయినదీ స్త్రీ మనసట! ఎంతటి మహా జ్ఞానికైనా సరే స్త్రీ అనే పదం దగ్గరకొచ్చేసరికి చేయి వణికిపోతుందిట..!గొంతు ఆర్చుకుపోతుందిట!..గుండె కొట్టేసుకుంటుందిట!... ఆమె మనసు సంగతి ఏం చెప్పాలో తెలీక...



ఎందుకు తెలుస్తుంది? ఏనాడన్నా స్త్రీని నోరు విప్పి ఆమె మనసేంటో చెప్పనిస్తే గదా! ఏడుగురు గుడ్డివాళ్ళు ఏనుగును వర్ణించినట్టు ఎవడికి తోచినట్టు వాడు స్త్రీ మనసు ఇలా వుంటుంది, అలా వుంటుంది అని 'అతి' స్టేట్‌మెంట్లు ఇచ్చేయడమే. ఏదో నోములు, వ్రతాలు, వంటలు, చీరలు, నగలు, సౌందర్య పోషణలు లాంటి ఎవరికీ ఇబ్బంది కలిగించనివీ, ఎవరైనా గేలి చేయగలిగిన ఆడాళ్ళ విషయాలు ఎన్నయినా మాట్లాడుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే వాటిలో కనీసం సగం అంశాలపైనైనా మనసు పడ్డట్టు మాట్లాడకపోతే ఆ స్త్రీలో ఏదో లోపం వున్నట్టే లెక్క. ఆశలు, ఆశయాలు, అణచివేతలూ, హక్కుల గురించీ మాట్లాడమనండి. అంతా ఏకమై నొక్కేస్తారు. మనసులోని మాట బయటకు రాకుండా అసంగత విషయాలను బ్రాకెట్లో పెట్టినట్టు స్త్రీ తన మనసునెప్పుడూ మనసులోనే వుంచేయాలి).

బిక్క మొహం వేసుకుని నిలుచుండిపోయింది శ్యామల. లోపల నుంచి అన్నపూర్ణ, రామదాసుల మాటలు వినిపిస్తున్నాయి.

"మరీ బి.డి.ఎస్.కి అంత డబ్బు ఎలా తేగలను పూర్ణా? పోనీ ఏదో బి.ఎస్‌సి. అంటే ఎలాగోలా తంటాలు పడొచ్చు కానీ..ఇప్పుడు కట్టినా తను మళ్ళీ వచ్చే సంవత్సరం ఎంసెట్ రాస్తానంటోంది గదా! అప్పుడేమన్నా వస్తే మళ్ళీ ఇప్పుడు కట్టిందంతా వేస్ట్ కదా! బాగా కష్టపడి చదవమను. వస్తే అప్పుడు చూద్దాం". (అసలు సీటు రాదని నాకు తెలుసు. వచ్చే దారి వుంటే ఈసారే వచ్చేది. ఇంటర్ పుస్తకాలు కొనివ్వలేదు. ఎంసెట్ పుస్తకం ఒక్కటంటే ఒక్కటి వుంది. కోచింగ్ ఎలాగూ లేదు. కోచింగ్ తీసుకున్న మా ఫ్రెండ్స్‌ను బ్రతిమాలి నోట్సులూ,

పేపర్లూ, పుస్తకాలూ తీసుకుని చదివితే బి.డి.ఎస్. వచ్చింది. ఇప్పుడు వాళ్ళు తలో దిక్కుకూ వెళ్ళిపోతే ఈసారికి అది రావడం కూడా కష్టమే. అందుకే అమ్మను పీకాను మళ్ళీ ఇంకోసారి అడగమని).

"శ్యామల ఒక్కదాని గురించే ఆలోచిస్తే ఎలా పూర్ణా? సుధాకర్ పదో క్లాసుకొచ్చాడు. వాడి సంగతి ఆలోచించవద్దా? ఆడపిల్లకు ఎంత చేసినా ఏమిటి చెప్పు? మళ్ళీ కట్నం ఇచ్చి పెళ్ళి చేయాల్సిందే కదా! ఆ ఖర్చూ, ఈ ఖర్చూ అన్నీ ఖర్చులంటే నేనొక్కణ్ణే ఎలా భరాయించగలను చెప్పు? ఏదో వున్నంతలో సర్దుకోవాలి గానీ!"

(వాడు పదో తరగతికొచ్చి రెండేళ్ళయింది. శ్రద్ధ పెడితే ఎప్పుడో పది గట్టెక్కేవాడు. వాడి బల వంతపు చదువుకు డబ్బు కూడవేయడానికి నా బతుకు తెరువు చదువు బలి. సర్దుకు పోవాలి. ప్చ్. నన్ను చదివిస్తే నా కట్నమేదో నేను సంపా దించుకుంటాను కదా! చదువయ్యేటప్పటికి కూడా 'కట్నం నేనే ఎందుకివ్వాలి?' అన్న జ్ఞానం నాకు రాకపోతే).

*** *** ***

"శ్యామలా! త్వరగా తయారవ్వు. నిన్ను చూడ్డా నికి పెళ్ళివారొస్తున్నారు" ఫస్ట్ బి.ఎస్‌సి. క్లాసులకు అటెండై వచ్చి చెప్పులు విడుస్తున్న కూతురుతో చెప్పింది అన్నపూర్ణ.

"ఎంత చదువు చదివినా చివరకు పెళ్ళి చేసుకోక తప్పదుకదా! నీకంతగా కావాలంటే పెళ్ళయ్యాక చదువుకోవచ్చు. అబ్బాయి ఇష్టపడితే" మొహం అదోలా పెట్టిన కూతురికి నచ్చజెపుతున్నట్టు చెప్పింది అన్నపూర్ణ.

(అతణ్ణి చూడగానే అదోలాంటి బెరుకు అనిపిం చింది నాకు. తెల్లగా, పొడుగ్గా వున్నాడు గానీ ఆ కళ్ళల్లోనూ, ఆ నవ్వు లోనూ ఏదో కృత్రిమత్వం వుంది. ఇదీ అని చెప్పలేనిది. అతనికి నేను నచ్చా నవగానే ఇంట్లో పెళ్ళి పనులు మొదలెట్టేశారు. చదువుకోవాలని వుందనీ, ఆ అబ్బాయి నచ్చలేదనీ చెప్పాను).

"ఆ కుర్రాడికేమయ్యిందే? లక్షణంగా వుంటేనూ..కన్నొంకరా? కాలొంకరా? అయినా పెద్ద పెద్ద చదువులకూ ఇంకా పెద్ద సంబంధాలకూ మనం తూగొద్దూ! ఏదో గంతకు తగ్గ బొంతను చూసి సర్దుకుపోవాలి గానీ! కుర్రాడు మంచి వాడట!".

(పెళ్ళి సంబంధం దగ్గర మంచివాడు కాని కుర్రాడెవ్వడు? పెద్ద పెద్ద చదువులు చెప్పించరు కాబట్టి పెద్ద పెద్ద మొగుడిని చేసుకోవాలన్న మాట. కట్నానికీ, పెళ్ళి ఖర్చులకూ ముక్కుపిండి మరీ వసూలు చేశాడు నా మొగుడు. అందులో వందో వంతు నా చదువుకు ఖర్చుపెట్టినా నా బ్రతుకు బాగుపడిపోవును).

*** *** ***

"ఒరేయ్! అలా కొట్టుకెళ్ళి ఒక సిగరెట్ ప్యాకెట్ పట్టుకురా" బాబుకు డబ్బులిస్తూ చెప్పాడాయన.

"పిల్లలకు అలాంటి పనులు చెప్పొద్దన్నానా? మీరిలాగూ బాగుపడరు. వాళ్ళనెందుకు చెడగొడ తారు?" గట్టిగా అడిగింది శ్యామల.

" నీకు రాన్రానూ నోరు ఎక్కువవుతోందే! ఏం నీకేనేంటి పిల్లలు? నాకు మాత్రం కారా? నా పిల్లలనెలా పెంచాలో నాకు తెలుసు. అనవసర సలహాలివ్వటం మానేసి నీపని చూసుకో".

(పెళ్ళయినప్పటి మంచీ నా పని నేను చూసు కుంటూనే వున్నాను. అదే సర్దుకుపోవడం. ఇలాగే పిల్లలను పెంచితే రేపు ఇంకో అమ్మాయి నాకంటే దారుణంగా సర్దుకుపోవాల్సి వుంటుందని నాకు తెలుసు. కానీ ఏం చేయగలను? ఇంట్లో వుండ లేను. ఇల్లు వదలి వస్తే వుండనివ్వరు. మరో మార్గం లేదా?)

*** *** ***

"ఆ విషయం నీకనవసరం. మగాడన్నాక బయట సవాలక్ష ఉంటాయి. ప్రతి దానికీ ఇలా నిలదీయ డమేనా? జేవురించిన మొహంతో అరుస్తున్నాడు శ్యామల మొగుడు.

అన్నపూర్ణ, రామదాసులేం మాట్లాడలేదు.

"పోన్లేవే! ఏదో కక్కుర్తి పడ్డాడు. అయినా నువ్వు సరిగ్గా వుంటే ఇలా ఎందుకు జరుగుతుంది చెప్పు? ఎప్పుడూ ఈసురోమంటూ ఆ మొహమేమిటి? ఇంకా నయం చిన్నిల్లు పెట్టలేదు. సంసారమన్నాక ఇలాం టివి వస్తూ పోతూ వుంటాయి. ఏదో చూసీ, చూడనట్టు సర్దుకుపోతే అవే పోతాయి".

(అవి పోతాయో, లేదో తెలీదు గాని నాకు మాత్రం పోవాలని వుంది. ఓ ముద్ద కూడు కోసం, ఓ గజం గుడ్డ కోసం ఇంత హీనంగా బత కనక్కర్లేదనిపిస్తోంది. ఏ రోడ్డు పక్కన కూచుని అడుక్కున్నా ఇంతకంటే గౌరవంగా బతకొచ్చు నేమో. సిగరెట్లు, తాగుడు, వ్యభిచారం... ఇన్నింటిని భరిస్తూ నేనిక్కడ ఎందుకుండాలో అర్థం కావడం లేదు).

*** *** ***

"ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నప్పుడు మన పాప గుర్తుకు రాలేదా? మన పాపకంటే చిన్నది కదా ఆ అమ్మాయి!" అసహ్యం నిండిన గొంతుతో అడిగింది శ్యామల.

"చిన్నపిల్ల కనుకనే చేసుకున్నాను. లేకపోతే చెయ్యి వేయనిస్తుందేంటి?" ఏదో జోకేసినట్టు ఫెళ్ళున నవ్వుతూ చెప్పాడు.

(జీవితంలో మొదటి సారి బి.డి.ఎస్ చదవ నందుకు పుట్టెడు దుఃఖం వచ్చింది. డెంటిస్ట్‌నై వుండి వుంటే వాడి పళ్ళు మొత్తం పీకి చేతిలో


సదరన్ ట్రావెల్స్ (ప్రై) లిమిటెడ్

ట్రావెల్ అండ్ టూర్ ఆపరేటర్స్

(భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖచే గుర్తింపు పొందిన సంస్థ)

దేశంలోని ప్రధాన నగరాలలో కార్యాలయాలను కలిగి జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి టూర్స్ మరియు ట్రావెల్స్ రంగంలో ఖ్యాతిగాంచిన సదరన్ ట్రావెల్స్ వారి సూపర్ డీలక్స్ మరియు హైటెక్ కోచ్‌లలో యాత్రలు

[illegible]

1. హైదరాబాద్ నగర దర్శిని — ప్రతి రోజూ
2. హైదరాబాద్-షిర్డీ-తపోభూమి-ఎల్లోరా గుహలు-ఘృష్ణేశ్వర్ (జ్యోతిర్లింగం)-ఔరంగాబాద్-హైదరాబాద్ (మూడు రోజులు) — ప్రతి రోజూ

[illegible]

1. విశాఖపట్నం దర్శిని — ప్రతి రోజూ
2. విశాఖపట్నం-అరకులోయలు-బొర్రా గుహలు-విశాఖపట్నం (మధ్యాహ్నం భోజనం మరియు టీతో) — ప్రతి రోజూ

నోట్: స్కూల్స్, కాలేజీలు మరియు కంపెనీ గ్రూప్‌లకు ప్రత్యేక ప్యాకేజీ టూర్స్ కలవు.

మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని ఆఫీసును సంప్రదించండి:

హైదరాబాద్: హోటల్ అయోధ్య కాంప్లెక్స్, లకడీకాపూల్, ఫోన్ 3307933, 3307658
వైజాగ్: ఎ-5, పవన్ ప్యాలెస్, T.S.R కాంప్లెక్స్ ఎదురుగా, ద్వారకానగర్, ఫోన్: 545565, 541099
విజయవాడ: షెం. 10, స్వప్నలోక్ కాంప్లెక్స్, అప్సర థియేటర్ దగ్గర, గవర్నర్‌పేట, ఫోన్: 572227, 576624
న్యూఢిల్లీ: 5739508, చెన్నై: 564864, బెంగుళూరు: 2262633, ముంబాయి: 4326895



## రోజాలో సెక్స్ ఎక్కుదుంది?

రేపో మాపో సెల్వమణిని పెళ్లి చేసుకుని ఎంచక్కా కాపురం పెట్టేస్తున్న రోజా ఇక ముందు ఎక్స్ పోజింగ్ విషయంలో జాగ్రత్తగా ఉంటానంటోంది. అయినా సెక్సీతనం తెర మీద చూపించాలంటే బట్టలూడదీయ నవసరం లేకుండానే హావభావాలతో ప్రేక్షకుల మతులు పోగొట్టవచ్చు తెలుసా అంటోంది. ఇన్నాళ్లకు తెలిసిందన్నమాట ఈ విషయం!

పెట్టేదాన్ని. ఇంకెప్పుడూ...జీవితంలో...ఇంకెప్పుడూ ఆ నోటితో కారుకూతలు కూయకుండా).

"అయినా నీకు అన్యాయం చేయనులే శ్యామలా! నీకూ, పిల్లలకూ ఏ లోటూ రానీయను. నువ్వు గొడవ పెట్టకుండా వుంటే అన్నీ సర్దుకుంటాయి. కనీసం పిల్లల కోసమైనా ఆలోచించు"

(ఎమోషనల్ బ్లాక్‌మెయిల్. వాడు చేసిన వెధవ పనికి ఎందులోనన్నా కుక్కి అవతలకు గిరాటేద్దామ నిపించింది. ఆ పని చేయలేక నా మనసును కుక్కి గిరాటేశాను ఇంకెప్పుడూ పైకి రాకుండా. అమ్మా వాళ్ళకు చెప్పినా ఒరిగేదేమీ లేదు. నాలుగు ఏడ్పులు ఏడ్చి సర్దుకుపొమ్మంటారు. దుర్వ్యసనాలకు లోవ యినవాడి జీవితంలో ఎలా జరుగుతుందో అలాగే జరిగింది. ఇల్లు గుల్ల. ఒళ్ళు కుళ్ళు. ఆ కుళ్ళిన మాంసం ముద్ద గాడికి ఎందుకు సేవలు చేశానో ఎలా చేశానో నాకే తెలియదు).

*** *** ***

"శ్యామలమ్మ ఉత్తమ ఇల్లాలమ్మా! ఎన్ని కష్టాలు పడిందో పాపం! ఓపిగ్గా-అంతా సర్దుకుని వచ్చింది".

"వద్దు. నాలా ఎవరూ సర్దుకోవద్దు. పాల డబ్బా నుంచి పాడె వరకూ సర్దుకోబట్టే నా బతుకిలా తగ లడింది. ఏదో ఒక చోట ఎదురు తిరిగి వుంటే...మీ దృష్టిలో బరి తెగించుంటే...ఇంతకంటే సంతృప్తికర మైన జీవితాన్ని గడిపి వుండేదాన్ని. నా జీవితంలో నేను సాధించిందేమిటి? మొదటి నుంచీ, చివరి వరకూ సాధింపబడడం తప్ప! ఉత్తమ ఇల్లాలు అన్పించుకోవడానికి ఇంత జీవితాన్నీ పనికి రాకుండా కరిగించేసుకోవాలా! ఏనుగుకు ఏడుగురే గుడ్డి వాళ్ళు. కాని స్త్రీ చుట్టూ గుడ్డి సమాజమంతా వుంది. సర్దుకోకండి. ఎదురు తిరగండి"గొంతెత్తి అరిచాననుకుంది శ్యామల గొల్లుమని అందరి ఏడ్పులు వినిపించేవరకూ.

"అయ్యో! అయ్యో! సంధి ప్రేలాపనలు మొదలై పోయాయి. తొందరగా సుందర్రావుని తీసుకురం డ్రా" ఎవరో హడావిడిగా కేక పెట్టారు.


'ఛీ!ఛీ!! చచ్చేటప్పుడు కూడా నన్ను ప్రశాంతంగా చావనీయరా? నా జీవితాన్ని ఇంతగా నాశనం చేసినవాడి మొహం చూస్తూనే నేను పోవాలా? వాణ్ణి రావద్దనండ. వాణ్ణ రావద్దనండి".

"రా బాబూ! రా!" ఎవరో సుందర్రావు చేతికి తులసి తీర్థం ఇచ్చారు. రాగి చెంబు వంచి దాంతో శ్యామల గొంతులో పోశాడు సుందర రావు.

"ధూ!" అని సర్వశక్తులూ కూడదీసుకుని ఉమ్మే సింది శ్యామల.

"ఏమిటో ఈ ఆడాళ్ళ మనసు? ఎవరికీ అర్థం కాదు" చూడడానికి వచ్చిన వాళ్ళలో ఎవరో గొణు క్కుంటున్నారు.

"సర్దుకు పోకండి" చివరి శ్వాస వదిలే ముందు విస్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా చెప్పింది శ్యామల.



## సోనాలీబింద్రేకి మగాళ్ళంటేనే బోరట!

అవకాశాల కోసం అడిగిన ఎవరినీ కాదనే అలవాటు లేని సోనాలీ బింద్రేకి మాత్రం చాలామంది మగాళ్ళు అరగంటలోనే బోరు కొట్టేస్తారట. వాళ్ళు మాట్లాడే మాటలూ, చేసే పనులూ వెరైటీగా ఉండి, వాళ్ళతో కలిసి పనిచేసేలాగా ఉంటే ఎంత కాలమైనా పని చేయాలన్పిస్తుంది నాకు. కానీ అలాంటి వాళ్ళేరీ? అంటోంది.